

అమోరు గ్రామంలో వంతెన లేక గెడ్డ పొంగి ప్రవహించడంతో దాటలేని పరిస్థితి



గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో అమోరు గెడ్డపై పూర్తయిన వంతెన నిర్మాణం


సారవానిపాలెంలో వంతెనపై రాకపోకలు


హుకుంపేట మండలం మొట్టుజోరే సచివాలయం పరిధిలో గడప గడప నిధులతో జరిగిన సీసీ రోడ్డు పనులు


పెదబయలు మండలంలోని అర్లాబు గ్రామంలో తారురోడ్డు

ఐదేళ్ల ప్రయాణం.. ప్రజలతోనే మమేకం

వైఎస్సార్‌సీపీ నేతలు ఐదేళ్లలో ప్రజలకు మరింత చేరువయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా కొండలెక్కి..గుట్టలు దిగి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. హుకుంపేట జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ అరకు అభ్యర్థి రేగం మత్స్యలింగం స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సహకారంతో అభివృద్ధికి కృషి చేశారు. ఇదే లక్ష్యంతో టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ తదితర కార్యక్రమాలు ప్రచారానికే పరిమితమయ్యాయి. పార్టీ నేతలు మూడు గ్రూపులుగా విడిపోయి మొక్కుబడిగా నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన వీరు వర్గ పోరుకు ప్రాధాన్యమిచ్చారన్న విమర్శలు ఎదుర్కొన్నారు.

- సమస్యలు తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేతలు
- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం
- అభివృద్ధిలో జెడ్పీటీసీగా కీలకపాత్ర పోషించిన వైఎస్సార్‌సీపీ అరకు అభ్యర్థి రేగం మత్స్యలింగం
- ప్రజలకు దూరమైన టీడీపీ నేతలు
- మొక్కుబడిగా పార్టీ కార్యక్రమాలు
- వర్గపోరుకు ప్రాధాన్యం


ముంచంగిపుట్టు మండలంలోని శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో నిర్మించిన తారురోడ్డు


ఇంజరి గ్రామంలో వర్షంలో సైతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులతో మమేకమైన అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అనంతగిరి: నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మౌలిక వసతుల కల్పన వెనుక వైఎస్సార్‌సీపీ నేతల కృషి ఎంతో ఉంది. పార్టీ నాయకులు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటా పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సక్రమంగా సంక్షేమ పథకాల అమలయ్యేలా చూడడంతో నేతలు ప్రజలకు మరింత చేరువయ్యారు.

టీడీపీ నేతలు గ్రూపు రాజకీయాలకే పరిమితం

టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ నియోజకవర్గంలో మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక నేతలు కలిసికట్టుగా నిర్వహించిన సందర్భాలు లేవు. ప్రజా సమస్యలు తెలుసుకునే కన్నా గ్రూపు రాజకీయాలు, ఆధిపత్య పోరుకు ప్రాధాన్యమిచ్చారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి అబ్రహం, సీనియర్ టీడీపీ నేత దొన్నుదొర అనుచరులు గ్రూపులుగా విడిపోయి నిర్వహించడంతో వీరికి సమస్యలు తెలిపేందుకు ప్రజలు ఆసక్తి చూపలేదు.

వైఎస్సార్‌సీపీ చేపట్టిన కార్యక్రమం :	గడప గడపకు మన ప్రభుత్వం
సందర్శించిన గ్రామాలు :	1920
మమేకమైన గడపలు :	67,760
సచివాలయాల పరిధిలో కేటాయించిన నిధులు :	రూ.12కోట్లు

టీడీపీ చేపట్టిన కార్యక్రమం : బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ
తెలుసుకున్న సమస్యలు : వర్గపోరు కారణంగా ప్రజలతో మమేకానికి దూరం
ఫలితం : మొక్కుబడి
ప్రస్తుత పరిస్థితి : టీడీపీ నేతలు గ్రూపులుగా విడిపోయి ఆధిపత్య పోరాటానికి తెరలేపారు.

నియోజకవర్గం :	అరకులోయ
మండలాలు :	అనంతగిరి, డుంబ్రిగుడ, అరకులోయ, హుకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు
పంచాయతీలు :	135
గ్రామాలు :	2,600
గ్రామ సచివాలయాలు :	110

పరిష్కరించిన ప్రధాన సమస్యలు

ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతం పెదబయలు రోడ్డు నుంచి జామిగుడ, రూడకోట, కుడమ ప్రాంతాలకు వెళ్లేందుకు సరియైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడేవారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ఆ ప్రాంతాలను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి అక్కడి ప్రజలు తీసుకువెళ్లారు. వెంటనే ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి రూ.13.21 కోట్లు మంజూరు చేయించారు. వీటితో పనులు జోరుగా సాగుతున్నాయి. దీంతోపాటు ఇదే ప్రాంతంలో కెందుగూడ రోడ్డు నిర్మాణానికి రూ.3.85 కోట్లు మంజూరు చేయించారు. పనులు జరుగుతుండటంతో 20 గ్రామాల ప్రజల్లో ఆనందం నెలకొంది.

➡ ముంచంగిపుట్టు మండలం ఆసరడా జంక్షన్ నుంచి రంగబయలు మీదుగా జోడిగుమ్మ రోడ్లు లేక సుమారు 28 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో రూ.16 కోట్లు మంజూరు చేసింది. పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

➡ హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ అమూరు పరిసర గ్రామాల ప్రజలు గెడ్డపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ప్రభుత్వం నుంచి రూ.45 లక్షల నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేశారు. దీనివల్ల 10 గ్రామాల ప్రజలకు మేలు చేకూరింది.

➡ హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయతీ పందిమెట్ట గ్రామ సమీపంలోగల గెడ్డపై వంతెన లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించారు. రూ.35 లక్షలు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేశారు. దీంతో 20 గ్రామాల ప్రజల్లో ఆనందం నెలకొంది.

➡ అనంతగిరి మండలంలోని సారవానిపాలెం గోస్తనీ నదిపై వంతెన సమస్య పరిష్కారమైంది. ఈ ప్రాంతానికి వెళ్లిన ఎమ్మెల్యే దృష్టికి గిరిజనులు సమస్య తీసుకువెళ్లడంతో ఏసీపీ నుంచి రూ.2 కోట్లను మంజూరు చేయించారు. పనులు పూర్తికావడంతో బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది.

ప్రజలతో మత్స్యలింగం మమేకం

అరకు అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ తరఫున బరిలో ఉన్న రేగం మత్స్యలింగం హుకుంపేట జెడ్పీటీసీగా ఉన్నారు. ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పెద్ద సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేశారు. జెడ్పీటీసీగా ఉన్నందున గ్రామస్థాయి సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో ములియపుట్టులో రూ.20 లక్షలతో సీసీరోడ్లు, డి.చింతలవీధి డ్రైనేజీ, సీసీరోడ్లు రూ.40 లక్షలతో వేయించారు. ఎంపీపీ నిధులతో మేబ గ్రామంలోని 7.5 లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. జెడ్పీ నిధులతో పాతకోట పంచాయతీలో రూ.3లక్షలతో డ్రైనేజీ, రంగశీల పంచాయతీలో రూ.3లక్షలతో డ్రైనేజీ ఏర్పాటుచేశారు. దుర్గం పంచాయతీ బంగారుమెట్టలోని రూ.3లక్షలతో డ్రైనేజీ, కొంతెలిలో రూ.2లక్షలతో కమ్యూనిటీ భవనం, రూ.2.లక్షలతో రచ్చబండ, సీసీరోడ్లు వేయించడంతో పాటు మౌలిక వసతులు కల్పించారు.

1920 గ్రామాల సందర్శన

వైఎస్సార్‌సీపీ నేతల విషయానికొస్తే స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 1920 గ్రామాల్లో పర్యటించారు. సుమారు 67,760 గ్రామాలను సందర్శించి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఒకొక్క గ్రామ సచివాలయం పరిధిలో ప్రభుత్వం కేటాయించిన రూ.40 లక్షల నిధులతో గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12కోట్లతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు 70 శాతానికి మించి పూర్తి కాగా మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రతిపక్ష టీడీపీ విషయానికొస్తే బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయింది. టీడీపీ చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు సరికదా.. బల ప్రదర్శనకు పరిమితమయ్యాయన్న విమర్శలు ఉన్నాయి.

కరోనా సంక్షోభంలోనూ ముఖం చాటేసిన ప్రతిపక్షాలు

కరోనా విలయ తాండవం చేసిన సమయంలో కూడా టీడీపీ నాయకులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కూడా పత్తా లేకుండా పోయారు. జగనన్న సైన్యం గ్రామ వలంటీరు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో పాటు నేతలు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజా సేవలందించారు. నాడు పత్తాలేని ప్రతిపక్ష నాయకులు ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో తమ పార్టీకి ఓటేయాలంటూ అడగడం పట్ల గిరిజనులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. తమ అభ్యున్నతికి విశేష కృషి చేసిన వైఎస్సార్‌సీపీకి ఎన్నికల్లో మద్దతు తెలియజేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటామని గిరిజనులు ముక్తకంఠంతో చెబుతున్నారు.


హుకుంపేట మండలం పెరగరువులో ప్రభుత్వ పాఠశాల


హుకుంపేటలో గిరిజనులతో మమేకమైన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పక్కన రేగం మత్స్యలింగం


పెదబయలు మండలంలోని శివారు ప్రాంతం గోమంగి గ్రామానికి నిర్మించిన తారురోడ్డు


జీనబాడులో స్థానికుల వంటను రుచి చూస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ


గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా సారవానిపాలెం గోస్తనీ నది దాటి వెళ్తున్న ఎమ్మెల్యే పాల్గుణ


రైవాడ డ్యాం వద్ద మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్గుణ

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి ఎన్నికల ప్రచారం

మారేడుమిల్లి: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం ఉదయం 11 గంటల నుంచి మండలంలోని దొరచింతలపాలెం, తాడేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు ఆదివారం తెలిపారు. నాయకులు, ప్రజాప్రతినిధు లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు తప్పగా హాజరుకావలని ఆయన కోరారు.

సీపీఎం నేతల ఎన్నికల ప్రచారం


సంతలో ప్రచారం చేస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: మండలంలో సుంకరమెట్ట వారపు సంతలో ఆదివారం సీపీఎం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న అప్పలనర్సయ్యకు మద్దతుగా ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు బాలదేవ్, భగత్‌రాం, రామారావు, బుజ్జిబాబు,మహేష్, జోషి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి


కార్యకర్తలు, నేతలతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

గూడెంకొత్తవీధి: అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణిని, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోరారు. ఆయన ఆదివారం పెదవలసలో పార్టీ నేతలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. చురుకైన వ్యక్తిగా ప్రజల అభిమానం కలిగిన విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. గిరిజను కష్టాలను పార్లమెంట్‌లో వినిపించేందుకు వీలుగా తనూజారాణికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యకర్తలు ఇద్దరిని గెలిపించేందుకు సైనికుల మాదిరిగా పనిచేయాలన్నారు. సీఎం విడుదల చేసిన మేనిఫెస్టోపై నేతలు ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం ఎంసీఎం చర్చి పాస్టర్ సుంద్రు బంగారయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు, చింతపల్లి ఏఎంసీ సభ్యులు త్రిమూర్తులు, నాయకులు శ్రీరాములు, శరభన్నపడాల్, శంకర్రావు, కృష్ణ, ఉప సర్పంచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


కిన్నెర్ల గ్రామంలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సాయికుమార్

వై.రామవరం: మండలంలోని కిన్నెర్ల గ్రామంలో గుర్తేడు ఎస్‌ఐ పి.సాయికుమార్ ఆదివారం పర్యటించారు. గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిర్భయంగా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడొద్దన్నారు. గుర్తేడు, పాతకోట ప్రధాన రహదారిలో అనుమానస్పద ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పద వ్యక్తులు, అపరిచితులపై గట్టి నిఘా విధించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

86 మందికి వైద్య పరీక్షలు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఆదివారం ఆత్మ తృప్తి చారిటబుల్ ట్రస్ట్, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 86 మదికి వైద్య సేవలు అందించారు. ఆపరేషన్ నిమిత్తం ఆరుగురిని విశాఖకు తీసుకెళ్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో 16మందికి ఉచితంగా కళ్లద్దాలను అందజేశారు.ట్రస్ట్ అధ్యక్షుడు రాజయ్య, గౌరవ అధ్యక్షుడు రామాంజనేయులు, మల్లేశ్వరరావు, జనార్ధన్, వర్తక సంఘం అధ్యక్షుడు ప్రసన్నకుమార్,శంకర్ ఫౌండేషన్ డాక్టర్ చంద్రశేఖర్, గ్రామస్తులు బాబూరావు, రాజు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు

వై.రామవరం: మండలంలోని ప్రధాన రహదారుల్లో ఆదివారం స్క్వాడ్ బృందం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహిస్తున్నట్లు స్క్వాడ్ ఇన్‌చార్జి మనికంఠ తెలిపారు. ఈ సందర్భంగా వై.రామవరం నుంచి అడ్డతీగల వెళ్లే ప్రధాన రహదారిలో వాహనాలను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు.

జగనన్న పాలనలోనే పేదలకు మేలు


సుంకరమెట్ట వారపు సంతలో ప్రచారం చేస్తున్న నాయకులు


గడ్డిబంధలో ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, నేతలు


దుర్గంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


జాజులపాలెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ రమణమ్మ,ట్రైకర్ డైరెక్టర్ సుర్ల లోవరాజు


బొయితిలి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జీకే వీధి జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం


బలపంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి శివరత్నం

అరకులోయరూరల్/ముంచంగిపుట్టు/హుకుంపేట: జిల్లాలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వ పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ జగనన్న పాలనలోనే పేదలకు ఎంతో మేలు జరిగిందన్నారు. జగన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అరకులోయ, ముంచంగిపుట్టు, హుకుంపేట మండలాల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, పాంగి పద్మారావు, గెమ్మెలి కొండబాబు, అరకులోయలో ఎంపీటీసీ సభ్యులు ఆనంద్‌కుమార్,రాంచందర్, హుకుంపేటలో జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, గౌరవ అధ్యాక్షుడు గండేరు చినసత్యం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల/కొయ్యూరు/చింతపల్లి రూరల్/పాడేరు రూరల్(హుకుంపేట): జి.మాడుగుల, కొయ్యూరు, చింతపల్లి, పాడేరు ప్రాంతాల్లో శివారు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండుఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. జి.మాడుగులలో జికె వీధి జెడ్పీటీసీ కిముడు శివరత్నం, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ లసంగి మాలన్న, చింతపల్లిలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీలు పోతురాజు బాలయ్య, సర్పంచ్ కోర్ర రమేష్ నాయుడు, వైస్ ఎంపీపీ శారద, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, కన్వీనర్ శ్రీరాములు, ఎంపీటీసీలు బాబురావు, మీనాకుమారి, జయలక్ష్మి,పద్మ, కో–అప్షన్ సభ్యులు నాజర్ వలీ, పాడేరులో ఎంపిటీసీ చల్ల చిట్టమ్మ, పీసీసీ చైర్మెన్ లక్కే రామ సత్యవతి, కొయ్యూరులో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి సత్యనారాయణ, కన్వీనర్లు సుధాకర్, పోతురాజు, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగం ముసిలినాయుడు, పీపీసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


లగిసపల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు


కొయ్యూరు మండలంలోని సంతలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమేష్, నాయకులు


బస్సుల్లో ప్రయాణికులకు కరపత్రాలను అందజేస్తున్న నాయకులు